క్లుప్తంగా

విజయంతో తిరిగి రండి



క్రీడాకారులతో అసోసియేషన్ నాయకులు

ధర్మవరం అర్బన్: రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో సత్తా చాటి జిల్లాకు ఖ్యాతి తీసుకురావాలని క్రీడాకారులకు ధర్మాంబ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి సూచించారు. ఈనెల 21నుంచి 23 వరకు తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం పట్టణంలో జరిగే 8వ ఏపీ రాష్ట్ర సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టుకు ఎంపికైన పట్టణానికి చెందిన బాలికలు నిఖ్య, కేజియా గురువారం ఇక్కడినుంచి బయల్దేరి వెళ్లారు. వీరికి అభినందనలు తెలిపి వీడ్కోలు పలికారు. మేడాపురం రామిరెడ్డి, వాయల్పాడు హిదయ్‌తుల్లా, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మహబూబ్‌బాషా

ధర్మవరం అర్బన్: ఆంధ్రప్రదేశ్ విలేజ్, వార్డు సచివాలయాల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మహబూబ్‌బాషా గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థికసాయం అందిస్తున్న కేతిరెడ్డి సుప్రియ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని గుట్టకిందపల్లికి చెందిన నితిన్‌కుమార్ గతనెలలో రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ గురువారం మృతుని తల్లిదండ్రులకు రూ.20వేలు ఆర్థికసాయం అందించారు.

రేషన్ సక్రమంగా అందజేయాలి

నల్లచెరువు: రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో తహసీల్దార్ రవికుమార్ గురువారం తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ డీలర్లు ప్రతి నెలా తప్పనిసరిగా గోడౌన్ నుంచి బియ్యం, సరుకులు సరైన తూకంతో తీసుకువచ్చి ఎండీయూ ఆపరేటర్లకు అందజేయాలన్నారు. ఈ పాస్ మిషన్లలో సమస్య ఉంటే అధికారులకు తెలియజేయాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్ పాల్గొన్నారు.

హాస్టల్ తనిఖీ

నల్లచెరువు: మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్‌ను ఎంపీపీ కె.రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం పిల్లలకు వడ్డించే ఆహార నాణ్యతను పరిశీలించారు. రోజూ మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలని వార్డెన్ లక్ష్మినారాయణకు సూచించారు.

వైస్ కెప్టెన్‌గా అర్షియా



కదిరి అర్బన్: పొట్టి శ్రీరాములు జిల్లా వెంకటగిరిలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న దక్షిణ మండల అండర్ -19 అంతర్ జిల్లా మహిళా క్రికెట్ పోటీలకు ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు వైస్ కెప్టెన్‌గా కదిరి క్రీడాకారిణి అర్షియా ఎంపికైంది. ఈమేరకు కోచ్ నజీర్ ఒక ప్రకటన విడుదల చేశారు.

రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి



వాహనం కిందపడి మృతి చెందిన చిన్నారి

చాపాడు: వైఎస్సార్ జిల్లా చాపాడు మండలం నాగులపల్లె వద్ద మైదుకూరు–ప్రొద్దుటూరు జాతీయ రహదారిలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 8 నెలల బాలిక మృతి చెందింది. అనంతపురం జిల్లా బత్తలపల్లెకు చెందిన వలస జీవుల కుటుంబం గురువారం పులివెందుల నుంచి బద్వేలుకు టాటాఏస్ వాహనంలో వెళుతుండగా నాగులపల్లె వద్ద ప్రమాదవశాత్తూ బోల్తాపడింది. అటుగా వెళ్తున్న వాహనదారులు స్పందించి వాహనంలో ఇరుక్కుపోయిన వారిని వెలికితీశారు. ప్రమాదంలో 8 నెలల పాప మృతి చెందగా, నలుగురికి గాయాలయ్యాయి.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు


• ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

గాండ్లపెంట: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో, సోమయాజులపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని మునగలవారిపల్లి, కత్తివారిపల్లి, ఎనుములవారిపల్లి గ్రామాల్లో గురువారం జరిగిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తొలుత వైఎస్సార్ కూడలిలో వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. రేషన్ కార్డులు, సీసీ రోడ్లు తదితర సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ హయాంలో వివక్షతతో కూడిన పాలన వల్ల పేదలు ఇబ్బందులు పడ్డారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ జగనన్న అమలు చేశారన్నారు. సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా పాలనను ప్రజల ముంగిటకే తీసుకెళ్లారన్నారు. జగనన్నను మరోమారు సీఎంగా ఎన్నుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారి మోహన్‌రామ్, తహసీల్దార్ హమీద్‌బాషా, ఎంపీడీఓ యాదవేంద్ర, ఈఓఆర్డీ సునీత, ఏఈలు కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ తాతం జగన్‌మోహన్ రెడ్డి, జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి, నాయకులు చవ్వాశ్రీనివాసరెడ్డి, ఏపీపీ రామ్మోహన్ రెడ్డి, సిద్దారెడ్డి, రామకృష్ణ, రామాంజులరెడ్డి, గజ్జల లోకేశ్వరరెడ్డి, సర్పంచ్‌లు బుక్కేశాంతమ్మ, నాగభూషణంరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవీంద్రనాయక్, ఎంపీటీసీ సోమశేఖరరెడ్డి, బీసీ సంఘం కన్వీనర్ నరసింహగౌడ్, ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, మాజీ ఎంపీటీసీ హైదర్‌వలీ, సొసైటీ మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ హుస్సేన్‌పీరా, మాజీ కోఆప్షన్ సభ్యుడు సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ





కనగానపల్లిలో కరోనా సమయంలో శానిటైజర్లు, కూరగాయలు అందిస్తున్న వలంటీర్ పోతలయ్య

కనగానపల్లి: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందించేందుకు ఏర్పాటు చేసిన గ్రామ వలంటీర్లు కరోనా విపత్కర సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించి శెభాష్ అనిపించుకున్నారు. కనగానపల్లిలో గ్రామ వలంటీర్ పోతలయ్య కరోనా సమయంలో బీసీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు దాతలు అందించిన శానిటైజర్లు, మాస్కులు పంపిణీ చేశాడు. కరోనా సోకి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధులకు అక్కడికే వెళ్లి పింఛన్ డబ్బులు అందజేసి వారిని ఆదుకున్నాడు. వలంటీర్ సేవలకు మెచ్చి అప్పటి జిల్లా కలెక్టర్ గంధం చంద్రుడు చేతుల మీదుగా 'యోధులకు వందనం' కింద ప్రశంసా పత్రం అందజేశారు.

వలంటీర్ సేవలు మరువలేనివి



కరోనా సమయంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటే జంకాల్సిన పరిస్థితి ఉండేది. అలాంటి సమయంలో మా గ్రామ వలంటీర్ పోతలయ్య మా ఇళ్ల దగ్గరకు వచ్చి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఇచ్చిన కూరగాయలు, పండ్లు, శానిటైజర్లు పంపిణీ చేశాడు. ఇలా వారి ప్రాణాలకు తెగించి మాకు సేవలు చేయటం చాలా గొప్ప విషయం.

– పెద్దన్న, బీసీ కాలనీ, కనగానపల్లి

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న ఎంపీడీఓ సౌజన్యకుమారి

బత్తలపల్లి: ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సౌజన్యకుమారి పేర్కొన్నారు. డి.చెర్లోపల్లి గ్రామంలో గురువారం ఉపాధిహామీ పనులపై గ్రామసభను నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు హాజరుకావాలన్నారు. పని ప్రాంతాల్లో ఏమైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, సర్పంచు గుజ్జల రమాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి



ఈశ్వరయ్య భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పుట్టపర్తి టౌన్: బుక్కపట్నం మండలం సిద్ధరాంపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఈశ్వరయ్య (50) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బుక్కపట్నం ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కేశప్ప, జిల్లా యూత్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు కొత్తకోట సోమశేఖరరెడ్డి, చక్రధర్ రెడ్డి వెళ్లి ఈశ్వరయ్య భౌతికకాయానికి నివాళులర్పించారు.

వృద్ధుడి ఆత్మహత్య

కనగానపల్లి: చంద్రాశ్చర్లకు చెందిన కత్తే సూర్యనారాయణ (62) అనే వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు.. రైతు సూర్యనారాయణ కుటుంబానికి కనగానపల్లి, రామగిరి మండలాల పరిధిలో 10.4 ఎకరాల పొలం ఉంది. పంట పెట్టుబడుల కోసం రూ.6 లక్షల దాకా అప్పు చేశాడు. దిగుబడి సరిగారాలేదు. అప్పులు తీర్చేమార్గంలేక ఇంట్లోనే దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి భార్య చిన్న నాగమ్మ, ఒక కొడుకు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రిలే దీక్షలు

ధర్మవరం: మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ నాయకులు గురరువారం మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేపట్టారు. సంఘం మండల అధ్యక్షుడు ఆదినారాయణ, అయూబ్‌ఖాన్, పెద్దన్న, ఎస్‌హెచ్‌బాషా పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత

ధర్మవరం రూరల్: బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని గొట్లూరు అనాథాశ్రమంలో వృద్ధులకు, అనాథలకు బెడ్‌షీట్లు, టవల్స్, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. బ్రాంచ్ మేనేజర్ ఈడిగ బడేసాబ్, వెంకటేష్, హెప్సిబా, వెంకటక్రిష్ణ, నాగేశ్వరయ్య పాల్గొన్నారు.

వీఆర్‌ఓల కార్యవర్గం ఏర్పాటు

అమడగూరు: ఓడీచెరువు మండల వీఆర్‌ఓల యూనియన్‌ను గురువారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా గంగాధర్, ఉపాధ్యక్షుడిగా నరసింహులు, కోశాధికారిగా దేవశివప్పను ఎన్నుకున్నారు.

'యూ విన్' యాప్‌పై అవగాహన

ధర్మవరం రూరల్: దర్శనమల పీహెచ్‌సీలో గురువారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత ఆధ్వర్యంలో యూ విన్ యాప్‌పై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. డాక్టర్ మాట్లాడుతూ ఆ యాప్ ద్వారా రొటీన్ ఇమ్యునైజేషన్‌లో వ్యాధి నిరోధక టీకాలను ఆన్‌లైన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవచ్చన్నారు. ఏఏ గ్రామంలో ఏ రోజు ఇమ్యునైజేషన్ జరుగుతుందో లబ్ధిదారులు తెలుసుకోవచ్చన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు విరాళం




విరాళం అందజేస్తున్న మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ

తనకల్లు: మార్పురివాండ్లపల్లిలో డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ రూ. 25 వేలు విరాళం ప్రకటించారు. ఆ మొత్తాన్ని గురువారం తన తండ్రి, కుమ్మరవాండ్లపల్లి మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ చేత కమిటీ సభ్యులకు అందజేయించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంగులయ్య, బీసీ సంఘం నాయకులు సంపంగి గోవర్ధన్, నాయకులు దొడ్డెప్ప,కిష్టప్ప, త్రిలోక్, జయకుమార్, బలపాల చంద్ర, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి సర్వే

రాప్తాడు: ఓటరు జాబితాలో తప్పులు లేకుండా పక్కాగా సిద్ధం చేసేందుకు ఈ నెల 21 నుంచి ఆగస్టు 21 వరకు బీఎల్‌ఓలు ఇంటింటా సర్వే చేస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ, నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి తెలిపారు.గురువారం ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు, ఇతర అంశాలపై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్ల జాబితాలతో ఈ నెల 21 నుంచి ఆగస్టు 21 వరకు ప్రతి ఇంటికీ బీఎల్‌ఓలు వస్తారని, ఓటర్లు తమ పేర్లు, ఆధార్ నంబర్లు, ఇంటి పేర్లు తదితర వివరాలు జాబితాలో సరిగా ఉన్నవీ లేనిదీ సరి చూసుకోవాలన్నారు. సర్వేలో ఎలాంటి రాజకీయ ప్రమేయం ఉండకూడదన్నారు. బీఎల్‌ఓలు, సంబంధిత సూపర్‌వైజర్లు మాత్రమే సర్వే చేయాలన్నారు. వలంటీర్లు, ఎన్జీఓలు, ఇతరుల ప్రమేయం ఉండరాదని స్పష్టం చేశారు. బీఎల్‌ఓలు సర్వే చేసేటప్పుడు రాజకీయ పార్టీల ఏజెంట్లకు ముందుగా సమాచారం ఇవ్వాలని సూచించారు. బోగస్ ఓట్లు తొలగిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వే షెడ్యూల్ రెవెన్యూ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో ఆరు మండలాల తహసీల్దార్లు, ఈడీటీ విజయ్ కుమార్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎంసీ నరసింహారెడ్డికి ఘన నివాళి



ఎంసీ నరసింహారెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి: ఇటీవల మృతి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, సమితి మాజీ ప్రెసిడెంట్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఎంసీ నరసింహారెడ్డి వైకుంఠ సమారాధనను గురువారం ఈదుల ముష్టూరు గ్రామంలో నిర్వహించారు. తొలుత ఎంసీ నరసింహారెడ్డి ఘాట్‌ను పూలతో అలంకరించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఓబిరెడ్డి, నరసింహారెడ్డి, చిన్న నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు రేణుక నివాళులర్పించారు. అనంతరం భారీగా అన్నదానం చేశారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ హాజరై ఎంసీ నరసింహారెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఎంసీ నరసింహారెడ్డి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. అగ్రి అడ్వయిజర్ బోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి, ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి పాల్గొని ఘాట్ వద్ద ఎంసీ నరసింహారెడ్డికి నివాళులర్పించారు.

'జగనన్న సురక్ష' పేదలకు వరం



లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి



వెంగళమ్మ చెరువు సచివాలయంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



దాదులూరులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

గాండ్లపెంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారానే గ్రామీణ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటనే అందుతున్నాయని ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మలమీదపల్లి గ్రామ సచివాలయంలో గురువారం జరిగిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 965 మందికి 11 రకాల సర్టిఫికెట్లు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్ష పేదలకు వరమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న తక్షణమే సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు.

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం వెంగళమ్మచెరువు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శుభదాస్, ఎంపీపీ ఏవీ రమణారెడ్డి పాల్గొని 1490 సేవా సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి , డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు. సర్పంచ్ వెంకటేశు, మండల కన్వీనర్ నరసారెడ్డి, హనుమంతరెడ్డి, పవన్, ఏడీఏ సనావుల్లా, ఏఓ వెంకటబ్రహ్మం, డీటీ నరసింహులు పాల్గొన్నారు.

పుట్టపర్తి టౌన్: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ లబ్ధి చేకూరుతుందని తహసీల్దార్ రామాంజనేయరెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు సచివాలయం లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ సిద్ధారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు పాదయాత్ర శంకర్, సర్పంచ్ రాధ, ఎంపీటీసీ రఫీ, సచివాలయ కన్వీనర్ ఎల్లప్ప, టౌన్ కన్వీనర్ భాస్కర్, శంకర్, నాగరాజు పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల కేంద్రంలోని సచివాలయ-2పరిధిలో సర్పంచ్ పంచరత్నమ్మ 1866 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ, ఎంపీడీఓ శకుంతల, తహసీల్దార్ రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: పి కొత్తపల్లి సచివాలయంలో 597 టోకెన్లను జనరేట్ చేయగా 591 సమస్యలను పరిష్కరించి సర్టిఫికెట్లు అందజేశారు. వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీడీఓ ఆదినారాయణ, తహసీల్దార్ నరేంద్రకుమార్, ఈఓఆర్డీ మనోహర్ పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మంగళమడకలో జగనన్న సురక్ష క్యాంపును నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. మండల ప్రత్యేకాధికారి నరసింహమూర్తి, ఎంపీడీఓ విజయలక్ష్మి, సర్పంచ్ చంద్రాయుడు, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్నకుమార్, వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ భాస్కర్, కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

తాడిమర్రి: దాడితోటలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామాంజినేయులు, సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటలక్ష్మీ, తహసీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొని సర్టిఫికెట్లు అందజేశారు. ఈఓఆర్డీ కామాక్షి, ఏపీఓ సంజీవరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు గరుడమ్మగారి రూపేష్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, యోగీశ్వర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి రాజేంద్ర పాల్గొన్నారు.

బత్తలపల్లి: డి.చెర్లోపల్లి సచివాలయంలో నల్లబోయనపల్లి, డి.చెర్లోపల్లి పంచాయతీ ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి సర్పంచు గుజ్జల రమాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, ఎంపీడీఓ సౌజన్యకుమారి, సీఎస్‌డీటీ శారద, ఈఓఆర్డీ దివాకర్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి, మాజీ డైరెక్టర్ గుజ్జల ముసలయ్య పాల్గొన్నారు.

అమడగూరు: జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో 1,285 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, శివశంకర్‌రెడ్డి, ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీఓ మునెప్ప, సర్పంచ్ షబ్బీర్, ఎంపీటీసీ పెద్దప్పయ్య పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలోని సచివాలయం -1 పరిధిలో 800 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఎంపీపీ అంజలి,జెడ్పీటీసీ గోవింద రెడ్డి, సర్పంచ్ ధనశ్రీ, తహసీల్దార్ షాబుద్దీన్, ఎంపీడీఓ గంగావతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, జగన్న సురక్ష ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

కనగానపల్లి: దాదులూరులో వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ అలివేలమ్మ, ఈఓఆర్డీ అనిల్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి పాల్గొన్నారు.

మామిళ్లపల్లిలో ఇంటింటా సర్వే: మామిళ్లపల్లిలో గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై అధికారులు సర్వే నిర్వహించారు.

రామగిరి: పేరూరులో సర్పంచ్ సరస్వతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురికి సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీపీ కర్రెన్న, స్పెషలాఫీసర్ సంజీవయ్య, తహసీల్దార్ నారాయణస్వామి, ఏఓ మురళీకృష్ణ, ఈఓఆర్డీ రాధాకృష్ణ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను వినియోగించుకోండి



జగనన్న సురక్ష ఇంటింటా సర్వేలో పాల్గొన్న తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి

తాడిమర్రి: పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం సచివాలయ సిబ్బంది, గృహ సారథులు నిర్వహించిన ఇంటింటా సర్వేలో ఆయన పాల్గొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అన్నివర్గాలవారూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. అల్లే సాయినాథ్‌రెడ్డి, రామాంజినేయులు, మదమంచి మల్లికార్జున నాయుడు, శెట్టిపల్లి ఆనందరెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

ప్రశాంతి నిలయం: మున్సిపాలిటీ పరిధిలోని హోటల్స్‌లో నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. గురువారం పుట్టపర్తి పట్టణంతో పాటు, మున్సిపాలిటీ పరిధిలోని కర్నాటక నాగేపల్లి, చిత్రావతి రోడ్డు, దుర్గమ్మ టెంపుల్‌రోడ్డు ప్రాంతాల్లోని హోటళ్లను మున్సిపల్ అధికారులు తనిఖీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో మద్యం, మాంసం విక్రయించరాదని యజమానులకు సూచించారు.

వ్యవసాయానికి విరివిగా రుణాలు

తలుపుల: యూనియన్ బ్యాంకు ద్వారా పాడి పరిశ్రమ, వ్యవసాయ రుణాలు విరివిగా అందజేస్తామని ఆ బ్యాంకు చీఫ్ మేనేజర్ రాము జాడీ అన్నారు. స్థానిక బ్రాంచ్‌లో మేనేజర్ చందన్ కుమార్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. రీజినల్ మేనేజర్ జితేంద్ర కుమార్ మిశ్రా ఆదేశాల మేరకు మండలంలో అగ్రికల్చర్, హార్టికల్చర్ రంగానికి సహకారం అందిస్తామన్నారు. ఇంజినీరింగ్, ఎంబీఏ తదితర కోర్సులకు అర్హత, అవసరాన్ని బట్టి రూ.40 లక్షల వరకు రుణం మంజూరు చేస్తామన్నారు. మండలంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎవరైనా ముందుకు వస్తే ప్రోత్సాహం అందిస్తామన్నారు. స్థానిక బ్రాంచ్ ద్వారా రూ.87 కోట్ల నుంచి రూ.96 కోట్ల వరకు రుణాలు మంజూరుకు టార్గెట్ పెట్టుకున్నట్లు తెలిపారు.

కత్తెర పురుగును నివారించుకోండి

పుట్టపర్తి అర్బన్: వ్యవసాయ శాఖ ఏడీఏ సనావుల్లా, ఏఓ వెంకటబ్రహ్మం గురువారం వెంగళమ్మచెరువులో పర్యటించారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వేరుశనగ, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు ఉన్నట్లు గుర్తించి సూచనలు ఇచ్చారు. ఎకరాకు 100 గ్రాముల ఇమామెక్టిన్ బెంజోయేట్ మందును పిచికారీ చేయాలన్నారు. లేదా స్పైనోసాడ్ 45 గ్రాములు ఎస్సీ 55 ఎంఎల్ మందును పిచికారీ చేసినా పురుగును నివారించవచ్చన్నారు. తర్వాత కదిరి లేపాక్షి (1812) రకం వేరుశనగ పంటను పరిశీలించారు.

పక్కాగా ఓటరు జాబితా సర్వే

అమడగూరు: ఓటరు జాబితా సర్వేను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ రామనాథరెడ్డి సూచించారు. గురువారం ఓడీచెరువు మండల రెవెన్యూ కార్యాలయంలో బీఎల్‌ఓలతో ఆయన సమావేశమై మాట్లాడారు. ఓటరు జాబితాను తప్పులు లేకుండా సిద్ధం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పరామర్శ

ముదిగుబ్బ: దొరిగిల్లు గ్రామానికి చెందిన ఆంజినేయులు భార్య లీలావతి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ కృష్ణమ్మ గురువారం బాధితురాలిని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రామగిరి: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ నాయకుడు హరిజన నరసింహులు (55) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం వైఎస్సార్‌సీపీ నేతలు బాబురెడ్డి, జెడ్పీటీసీ నాగార్జున తదితరులు రామగిరికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నరసింహులు వైఎస్సార్‌సీపీ కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. ఆయన లేని లోటు తీరనిదని, కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.20వేలు ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బండారు అనిల్‌కుమార్, శెట్టిముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

బత్తలపల్లి: మండలంలోని అప్పరాచెరువు గ్రామానికి చెందిన గంగులప్ప (61) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. బేల్దారి పనికి వెళ్లిన ఆయన అక్కడ గుండెపోటుకు గురయ్యాడు. ధర్మవరం ఆసుపత్రికి ఆటోలో తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. ఈయనకు భార్య సంజమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, సర్పంచు మొర్రెడ్డిగారి శారదమ్మ వెళ్లి గంగులప్ప మృతదేహానికి నివాళులర్పించారు. వైఎస్సార్ అంటే గంగులప్పకు ఎంతో అభిమానమని స్థానికులు తెలిపారు.